# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



సంపుటి : 01 | సంచిక : 181 | వరంగల్ | మంగళవారం, 07 ఏప్రిల్ 2026 | పేజీలు : 02




# పాలకుర్తిలో అట్టహాసంగా హిందూ సమ్మేళనం

- ఆకట్టుకున్న ప్రముఖులు, మేధావుల ప్రసంగాలు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

**(ఒర్రె కుమారస్వామి, పాలకుర్తి వాణి ప్రతినిధి):**

జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో హిందూ సమ్మేళనాన్ని నిర్వహించారు. ప్రముఖ పూజ్య బ్రహ్మశ్రీ జ్ఞాన చైతన్యానంద స్వామీజీ, శ్రీ శ్రీ యోగేష్ ప్రభూజీ, వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు రవీంద్ర, ప్రముఖ జర్నలిస్ట్ నవత రాకతో ప్రదర్శన చేపట్టారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంగ్ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. హిందువుల జీవన విధానంతో పాటు భగవద్గీత, ఇతిహాసాలు వంటి ఇతర అంశాలపై వక్తలు ప్రసంగించారు. హిందూ సమ్మేళనంలో చిన్నారులు, బాల బాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. స్థానిక పెద్దలు హిందువుల పూర్వపరాలపై హితబోధ చేశారు. జీవన విధానంతో మార్పులను ప్రజలకు వివరించారు. దేవగిరి రామన్న, సింగ వెంకట్ రాజు, రామగిరి నాగరాజు, ఇమ్మడి దామోదర్, తాళ్ల సోమనారాయణ, ముచ్చింతల ప్రసాదరావు, తాళ్లపల్లి రత్నాకర్, చిలకమారి సోమేశ్వర్, తమ్మి రాంబాబు, కడార్ల భాను చందర్ తదితరులు పాల్గొన్నారు.






# ఓపెన్ పది, ఇంటర్ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించండి

## జనగామ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ, పాలకుర్తి వాణి:** జిల్లాలో ఓపెన్ స్కూల్ పది, ఇంటర్ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఓపెన్ స్కూల్ పది, ఇంటర్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 20 నుంచి 27 వరకు జరిగే ఓపెన్ స్కూల్ పది పరీక్షలకు (4) పరీక్షా కేంద్రాల్లో (833) మంది విద్యార్థులు, ఇంటర్ పరీక్షలకు (9) పరీక్షా కేంద్రాల్లో (2041) మందితో కలిపి మొత్తం (13) పరీక్ష కేంద్రాల్లో (2874) మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారన్నారు. విద్యా శాఖ ఏడీ సత్యనారాయణ మూర్తి, డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, మునిసిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, ఆర్టీసీ డీఎం స్వాతి, ఏసీజీఈ రవి కుమార్, ఏపీఓ శ్రీధర్, విద్యుత్, పోస్టల్ శాఖ, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం ను పురస్కరించుకొని పార్టీ జెండాలను ఎగరవేసి ఘనంగా నిర్వహించారు. పాలకుర్తి మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షులు మారం రవికుమార్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మారం రవి కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మంచినీళ్ల ఉపేందర్ రెడ్డి, జిల్లా నాయకులు కడుదుల నిరంజన్ రెడ్డి, ,మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజ్, ఉపాధ్యక్షులు పబ్బా సంతోష్, సీనియర్ నాయకులు దేవసాని కృపాకర్, నునావత్ శంకర్, సోషల్ మీడియా కన్వీనర్ బానోత్ చందు, చిక్కుడు అశోక్, మొగిలి వంశీ, కేరళ కరుణాకర్, వేమునూరి శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.





# గ్రీవెన్స్ దరఖాస్తులకు ప్రాధాన్యత

- **అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి**
- **కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**పాలకుర్తి వాణి, జనగామ :** జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా... జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 286 ఆర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ఇందులో కొన్ని దరఖాస్తులు ఇలా ఉన్నాయి. గిన్నిగడ్డ, జనగామ ప్రాంతానికి చెందిన దైదా స్వప్న తాను చాలా నిరుపేద కుటుంబం, నా భర్త మరణించినారు, నేను పిల్లలతో జీవనం కొనసాగిస్తున్నారు పురాతన ఇల్లు కూలిపోయే పరిస్థితిలో ఉన్నది కావున నాకు ఇందిరమ్మ పథకం క్రింద ఇల్లు మంజూరు చేయగలరని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. జీడికల్ గ్రామం లింగాల గణపురం మండలం జనగామ జిల్లా న్యూ వాసి కొండ బోయిన శోభ భర్త దశరథ ముగ్గురు పిల్లలతో జీవనం సాగిస్తున్నాను నాకు, ఏలాంటి భూములు లేవు ప్రస్తుతం నేను అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నాను, కావున దయచేసి నాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని కోరుతూ విన్నవించారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్ షోలోన్, ఆర్డీఓ (స్టేషన్ఘన్పూర్) వెంకన్న, డీఆర్డీఓ వసంత తదితరులు పాల్గొన్నారు.




## "ఈట్ రైట్ వాక్" ప్రదర్శన

**జనగామ, పాలకుర్తి వాణి:** 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఆహార భద్రతపై ప్రత్యేక దినోత్సవం సందర్భంగా ఈట్ రైట్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించగా, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఈ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. నెహ్రూ పార్కు వద్ద నుంచి హైదరాబాదు రోడ్డు నందు లైఫ్ కేర్ ఆసుపత్రి వరకు ఈట్ రైట్ వాక్ ర్యాలీని చేపట్టారు. డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, ఆహార భద్రత అధికారి సుధీర్, ఫుడ్ ఇన్స్పెక్టర్ వినీల్ కుమార్, విద్యా శాఖ ఏడీ సత్యనారాయణ మూర్తి, డా. అశోక్ కుమార్, డా. కమల్ హాసన్, ఎంఈఓ, ఉపాధ్యాయులు, పీఈటీలు, ఏఎన్ఎంలు, ఆశాలు, ఆరోగ్య శాఖ సిబ్బంది, హోటల్ ఓనర్ లు, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## డీసీసీ దంపతులకు టీడబ్ల్యూజేయూ నేతల సత్కారం

**జనగామ, పాలకుర్తి వాణి :** జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణను ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. జనగామలో దంపతులను శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి తమ సమస్యలను తెలపాలని, అర్హులైన ప్రతి ట్రైబల్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేసే విధంగా ప్రభుత్వానికి విన్నవించాలని నేతలు కోరారు. ధన్వంతి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ట్రైబల్ జర్నలిస్టుల పక్షాన తమ ప్రభుత్వం అండగా ఉంటుందని.. సమస్యలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. సోషల్ మీడియా, ప్రింటింగ్, ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో ట్రైబల్ జర్నలిస్టులు ప్రధాన పాత్ర పోషించాలని అన్నారు. ట్రైబల్ జర్నలిస్టులతో కలిసి మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావుకు ధన్వంతి లక్ష్మీనారాయణ దంపతులు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బాదావత్ బాలాజీ నాయక్, ప్రధాన కార్యదర్శి తేజావత్ భీముడు, కోశాధికారి గుగులోతు హుస్సేన్, రాష్ట్ర కార్యదర్శి దీరావత్ శ్రీను నాయక్, రాష్ట్ర నాయకులు గుగులోత్ దేవోజీ నాయక్, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షులుగుగులోత్ కళ్యాణి పాల్గొన్నారు.

## పాలకుర్తిలో మక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి:** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ మార్కెట్ యార్డ్ లో మక్కల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే మొక్కలను అమ్మాలన్నారు. మధ్యవర్తులు దళారీలను నమ్మి మోసపోవద్దని ఆమె సూచించారు. ప్రభుత్వం రైతులకు అన్ని విధాలా చేయూతనందిస్తోందన్నారు. రైతు సంక్షేమ సర్కారన్నారు. కొనుగోలు కేంద్రాల ప్రారంభంతో రైతు కష్టాలు తీరుతాయన్నారు. మార్కెట్ చైర్మన్ మంజుల భాస్కర్ నాయక్, బ్లాక్ అధ్యక్షుడు సత్యనారాయణ, మండల అధ్యక్షుడు కుమారస్వామి, యాకాంతరావు తదితరులు పాల్గొన్నారు.





## బొడ్రాయి ప్రతిష్ఠాపనకు భూమి పూజ

**పాలకుర్తి వాణి, నర్మెట్ట :** మండలంలోని వెల్దండ గ్రామంలో బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠాపన కొరకు భూమి పూజ తో పాటు, దుర్గమ్మ పండుగ లగ్న పత్రికను వేద పండితుల సమక్షంలో నిర్ణయించారు. ఈ సందర్భంగా వేద పండితులు మృత్యుంజయ, ప్రణయ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మే నెల 4,5,6 వ తేదీల్లో దుర్గమ్మ పండుగ తేదీలు గా నిర్ణయించారు. కార్యక్రమంలో సర్పంచ్ , సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షుడు కంతి ఆంజనేయులు, ఆలయ కమిటీ చైర్మేన్ వంగ భూపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ బుస్సీ లతా కరుణాకర్ రెడ్డి, వార్డు సభ్యులు చెవుల ఓజలు, మార్క మహేష్, గూటం చంద్రయ్య, గూటం విష్ణు, పిట్టల కృష్ణమూర్తి, వివిధ పార్టీల అధ్యక్షులు, గ్రామ పెద్దలు కుల సంఘాలు, యువజన సంఘాలు, మహిళలు పాల్గొన్నారు.

## ఉచిత మెగా ఆరోగ్య కంటి శిబిరం

**పాలకుర్తి వాణి, జఫర్గఢ్ :** తిడుగు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నవచేతన్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ మరియు శరత్ మాక్స్ విజన్ ఐ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారం తో ఉచిత మెగా ఆరోగ్య కంటి శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ గౌరవ సర్పంచ్ గోపు సోమయ్య సార్ విచ్చేసి, కంటి సమస్య ల మీద అవగాహన కల్పించారు. డాక్టర్లు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో స్వేరోస్ స్టూడెంట్స్ యూనియన్ జనగాం జిల్లా అధ్యక్షులు మాదారపు విజయ్ కుమార్ స్వేరో, అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి కలకోటి ప్రసన్న కుమార్ , నవ చేతన్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వ్యవస్థాపకులు చెన్నమల్ల నాగరాజు, గడ్డం రాజ్ కుమార్, శరత్ మాక్స్ విజన్ ఐ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ బృందం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341